కథానిక

# బసవయ్యగారి బసియసం

వజ్ఝల రామనరసింహం

నన్ను వేగం రమ్మనమని బసవయ్యగారు కబురు పంపేరు. నిజానికి, రోజూ ఆయనింటికి నేను ఎందుకో ఒకందుకు వెళ్ళవలసి వస్తూనా్న వేగం రమ్మనమని ఆయన కబురు పంపడంలో ఏదో విశేషం వుండి తీరుతుందనుకున్నాను.

మీద తువ్వాలు వేసుకుని, బసవయ్యగారింటికి బయలుదేరేను. పల్లెటూరు కాబట్టి, అట్టే "డ్రెసు" చేసుకోవలసిన అవసరం లేకపోయింది. అదీకాక, ఆయన "బంగళా" (ఆయన ఇంటిని "ఇల్లు" అంటే ఎంతమాత్రమూ ఒప్పుకోడు. "బంగళా" అనో "లోగిలి" అనో పిలవాలి!) మా ఇంటికి చాలా దగ్గరలోనే వుంది.

బసవయ్యగారు బాగా డబ్బున్న మనిషి. వయస్సు 70 సంవత్సరాలపైనే వుంటుంది. మొదటినించీ పల్లెవాతావరణంలోనే బతికాడు. అంచాత ఆయనలో చాలా ఛాందసత్వం కనిపిస్తుంది. బ్రిటిషువారి రోజుల్లోనే కాక, ఈనాటికి కూడా, ఆయనకి ఇంగ్లీషువాళ్ళంటే చాలా అభిమానం. దానికి కారణం ఆయనకి దేశభక్తి లేకపోవడం కాదు. అయితే-పూర్వం శ్రీరాముడికి సాయం చేసిన వానరులందరూ, శ్రీరాముడి వరం వల్ల ఈ ప్రపంచంలో ఇంగ్లీషువారై పుట్టి, రాజ్యాలేలుతున్నారని నమ్మే ఘటాల్లో బసవయ్యగారొకరు! యుద్ధకాలంలో, మావూరి బ్రాంచి పోస్టు ఆఫీసులో రోజూ పెద్ద కొట్లాట జరిగేది పోస్టు రన్నర్ వచ్చే వేళకి, న్యూసు పేపరు కోసం బసవయ్యగారు, కామయ్యగారనే మరొక ఆసామీ, పోస్టాఫీసుకి వచ్చేవారు. బ్రిటిషువారు గెలుస్తారని బసవయ్యగారు, కాదు గెలవరని కామయ్యగారు, ఇద్దరూ హోరాహోరీ యుద్ధం చేసుకొనేవారు. ఇంగ్లీషువాడు గెలవడంటే బసవయ్యగారికి మహారోషంవచ్చేది. అసలు ప్రపంచ యుద్ధం జరుగుతున్నదో లేదో మాకు తెలీదు గాని, పోస్టాఫీసులో మాత్రం రోజుకొక ఘోర యుద్ధం జరగడం అందరూ కళ్ళారా చూసేవారు.

బసవయ్యగారింటికి వెళ్ళేసరికి, ఆయన తన కుర్చీలో కూచుని వున్నారు. "తన కుర్చీలో" అనడంలో ఓ విశేషముంది. ఆయన తన సైజుకి సరిపోయే కూర్చీని స్పెషల్‌గా చేయించుకున్నారు. మామూలు మానవులు ఆ కుర్చీలో కనీసం అయిదు మంది కూచో వచ్చును అని చెపితే, ఆయన విగ్రహం యొక్క ఒడ్డు పొడుగులు, చుట్టుకొలతలు సుళువుగా వూహించుకోవచ్చు.

"ఎందుకో కబురు పంపేరు" అని అంటూ నేను మరొక కుర్చీలో కూచున్నాను. బసవయ్యగారు మాట్లాడలేదు. సీరియస్‌గా చూస్తూ "వూ వూ" అని మాత్రం అన్నారు. నేను వూరుకున్నాను. ఆయన ఇప్పుడే ఏదో ఘనకార్యం చేసి, నానుండి అభినందన కోసం నిరీక్షిస్తున్నట్లుగా పోజు పెట్టి కూచున్నాడు. చాలా సేపయింది.

"భోజనం అయిందనుకుంటాను?" అన్నాను నేను

"వూఁ!"

"చాలా ఎండగా వుంది వాళ."

"వూఁ!"

"ఒంట్లో బావులేదా?"

"వుంది."

"ఎందుకో అలిసినట్లుంది?"

"నిద్ర లేదాను."

"మల్లంపేట నించి ఎవరైనా వచ్చారా?"

"వుహుఁ!"

"నాతో ఏదో పనుందనుకుంటాను?"

"వూఁ!"

"మీకు నిద్ర వస్తున్నది కాబోలు."

"లేదు."

నుండేలా, తీవ్రకృషి జరుపవలసి యున్నది. ఈనాడు— "రాజకీయ బంధన రహితంగానే"—మనం అన్ని విధాలా ఆహారం, పెట్టుబడి, వైజ్ఞానికవస్తు సంపద, మొదలగువాటికి, అమెరికాను భిక్షమెత్తటం అందరికి తెలిసిందే. ఇందులో 'రాజకీయ బంధన' లేవీ లేవని ఒప్పుకొన్నప్పటికీ, 'ఆర్థిక సహాయం ద్వారా, కమ్యూనిజాన్నరికట్టటమనే రాజకీయ లక్ష్యం కోసం', అమెరికా ఈ రక్షణ కంకణం కట్టుకున్న సంగతి నిర్వివాదం. ఇదయినా మనదేశం కాపిటలిస్టు వ్యవస్థతో నున్నంతవరకే గదా. మార్షలు ప్రణాళిక క్రింద అమెరికా సహాయం పొందే పశ్చిమ యూరపు రాజ్యాల నొక ప్రఖ్యాత రచయిత "అమెరికా ఆర్థిక వ్యభిచారిణుల"న్నాడు.

మరొక విచారణీయాంశం, కమ్యూనిజంతో మన సంబంధం. ఈ దశాబ్దంలో స్పష్టమయిన పాలిసీ లేక దేశకాల పరిస్థితుల ప్రభావాలను సరిగా అర్థంచేసుకోక, భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన తప్పటడుగులకుతోడు, శ్రీమసానీ లాంటి వ్యక్తుల ప్రచార ప్రభావం, అభివృద్ధి నిరోధకుల రాజకీయ గారడీల ప్రభావంతోడుగా, నానాటికి అధికమవుతూన్న "యాంటి-కమ్యూనిజం" భావాలు, తుదకు ప్రతి చిన్న విషయంలో, "యాంటి—సోవియట్", "యాంటీ—చైనీస్" రూపాల నొందుతున్నాయి. దీనికితోడు, నెహ్రూగారి, మధ్యే మార్గ వైదేశిక విధానం ఆర్థిక రంగంలో దెబ్బతిని, అమెరికా సహాయ సానుభూతులు కర్రులు చాచటం. నానాటికి తీసి కట్టుగానున్న దేశపు ఆర్థిక సాంఘిక పరిస్థితులు అమెరికా తర్ఫీదునొందిన 'నిపుణుల' ప్రచార ప్రభావం-యివన్నీ గూడ పై వ్యతిరేక భావాలను ప్రోత్సహించటమే జరుగుతోంది. తత్ఫలితంగా, యిటీవల నవచైనా పురోగతిని పరిశీలించివచ్చిన నిష్పాక్షిక ఆర్థిక రాజకీయ వేత్తల మాటలను, కాపిటలిస్టు సహజ ధోరణిలో, అనుమానాస్పదంగా చూడడం జరుగుతోంది. ఈ ప్రభావాలు దేశాన్నెంతవరకు లాగుతాయో తెలీదు.

దేశంలో పెద్ద పార్టీగానుండి, మెజారిటీ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పరుపబోయే కాంగ్రెసును కల్మషరాహిత్యమొనర్చటకే, దాని అధ్యక్షత స్వీకరించానన్న నెహ్రూ ఏ విధంగా యీ కార్యం నెరవేర్చగలడో తెలియదు. అచ్చటచ్చట కొన్ని రాష్ట్ర కమిటీలను, వర్కింగ్ కమిటీని పునర్నిర్మించినమాత్రాన, యిది సాధ్యమయే పనిగాదు. అది లేనినాడు, రాజకీయ స్వాతంత్ర్యాన్ని "సంపూర్ణ" మొనర్చు తాహతు, ప్రభుత్వాల ద్వారా, ఆ పార్టీకి అందుబాటులో వుంటుందనుకోటం వట్టిభ్రమే కాగలదు. పోతే, ఒక పార్టీ నాయకుడుగాగాక, జాతీయ నాయకుడుగా ఎన్నికయినా, కొలది వామపక్ష అభ్యుదయ వర్గాలసహకారంతో, ప్రభుత్వవ్యవస్థ నేర్పరచి, సర్వతోముఖ దేశాభివృద్ధికి పూనుకొంటాడో లేదో, కాలగతి నిర్ణయించాలి.

కాంగ్రెస్ ప్రభుత్వాలకన్న, గడచిన అనుభవాన్ని పురస్కరించుకొని, వామపక్ష ప్రభుత్వాలే దేశీయ పురోగతికి సహకారులని, నిరూపించటానికి నేటి భారతసంస్థానాల్లో అన్నిటా అభివృద్ధిగాంచిన తిరువాన్కూరు - కొచ్చిన్ చక్కటి అవకాశాన్నిస్తున్నది. అచ్చట కాంగ్రెసేతర వామపక్షాలలో ముఖ్యమయిన, యునైటెడ్ ఫ్రంట్ సోషలిస్టులు వారి ప్రణాళికల ప్రకారం, దేశాభివృద్ధి కార్యక్రమాల్లో ఎక్కువ భేదాభిప్రాయాలు లేకపోవడం; కేంద్రప్రభుత్వ బాధ్యత తద్వారా జాతీయ అంతర్జాతీయ పాలసీల గొడవ అసలే లేనందున, ప్రజారంజకమగు సోషలిస్టు ప్రభుత్వాల పాలన. సాంఘికాభ్యుదయాని కెలా మూలమంత్రమో నిరూపించనవకాశం గలదు. కాని వచ్చేవార్తలను బట్టి, గోడమీది పిల్లివాటంగా నున్న సోషలిస్టులు సహకరించనందున, స్వతంత్ర అభ్యర్థుల సహకారం ఉండి గూడ— వామపక్ష ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు సన్నగిలుతున్నవనుట చాల విచారకరము. నిర్ణీత కార్యక్రమ నిర్వహణకు గాను. సిద్ధాంతాలను వీడకుండా, సహకరించటం పురోగమనాన్ని కోరే పార్టీల కనీస కర్తవ్యమే గదా.

ఇంకెంతకని చావడం! ఆయన ఎందుకు పిల్చాడో యెప్పటికీ చెప్పడాయెను. మళ్ళీ, మరో పావుగంట నిశ్శబ్దంగా, ఇద్దరం బెల్లం మొత్తిన రాళ్ళలా కూచున్నాము, ఆయన వాటమే అంత! పిలవడంలో వున్న తొందర, మాట్లాడడంలో ఎందుకుండదో? ఆ మౌనం భరించబడకుండా వుంది. కొసకి మెల్లిగా నోరు విప్పేడు ఆయన.

"చూశారా?"

"ఏమిటి!"

"పట్నంనించి నిన్న తెప్పించాను."

"ఏమిటి, సైకిలా?"

"ఛ, ఛ!"

"గ్రామఫోనా?"

"వుహు."

"చుట్టలా?"

"అబ్బే!"

"అయితే... మరేమిటి .."

"హుఁ!" అన్నాడు, నావేపు "ఈపాటి తెలుసుకోలేవా" అన్నట్టు చూస్తూ!

నేను తెల్లమొగం వేశాను. బసవయ్యగారు ఇల్లంతా దద్దరిల్లేటట్టు ఓమారు ఆవలించేరు. (ఓమారు, ఆయన ఆవలింత ధ్వనికి భయపడి వాళ్ళ పొరుగావిడ మూడు రోజులు వుణ్ణం పెట్టుకున్నదనేది వేరే సంగతి!) ఆతర్వాత బసవయ్యగారు టేబిలు సొరుగులోంచి ఒక కాగితపు పొట్లాం తీసి, చేత్తో పట్టుకుని, "ఇది" అన్నారు.

"ఏమిటా పొట్లాం? పుస్తకాలా?" అన్నాను.

"అబ్బే!" ఆయన కటువంటి దురలవాట్లు లేవు.

"టాయిలెట్టు సబ్బులా?"

"బనియను!" అని నావేపు సగర్వంగా చూశాడు.

ఈపాటిదానికి యింత హంగమా అని ఆశ్చర్యంతో నేను దాకంత నోరు తెరిచి కూచున్నాను.

బసవయ్యగారు మెల్లిగా పొట్లం విప్పుతూ, "నిన్న సీతగాడిద్వారా పట్నంనించి తెప్పించాను" అని బనియను చేత్తో పట్టుకుని చూపించారు:

"ఎలా వుంది?"

"చాలా బావుంది. మీ చిన్నల్లుడికా?"

"హు" అని గర్జించి, "నాకే" అన్నాడు.

"అంత చిన్నదా?"

"లేదు! నాకు సరిపోతుంది!"

సరిపోవడం ఏమిటి నా బుర్రఅనుకున్నాను. అంత చిన్న బనియను, మర్రి మానులాంటి మనిషికి సరిపోవడం ఏమిటి? కనీసం, దానికి నాలుగింతల బనియను వుంటే ఆయనకి సరిపోవచ్చును. కాని, ఆయనే అంత నిబ్బరంగా వుంటే, మధ్యను నాకేమిటి పట్టింది?

"తొడిగి చూస్తాను" అన్నాడు.

"వూ!" అన్నాను, పక్కకి చూస్తూ.

"తొడుక్కుంటాను" అన్నాడు మళ్ళీ-అంటే, తనవేపే చూడాలని అర్థం. చూచాను.

మెల్లిగా బుర్ర దూర్చాడు. తర్వాత చేతులు సాధించాడు. అంతే! ఆ తర్వాత బనియను కదలనంది. బసవయ్యగారు వుక్కిరిబిక్కిరౌతున్నారు. లేకపోతే ముప్పదిరెండు అంగుళాల బనియను, రావణాసురుడి ఛాతీకి తొడగడం ఏమిటి? బనియను గట్టిగా రెండు చేతులతోను, కిందికి లాగుతున్నాడు. కాని వెళ్ళకుండా వుంది. బనియను ఇరుకుగా వుండడం వల్ల ఆ వూబశరీరం నొక్కుకుపోతున్నది. అలిసిపోయి, గేదెలా వాపోస్తున్నాడు. కుర్చీలోంచి లేచిపోయి నించున్నాడు. బనియను పటపట లాకుతున్నది. ఆయన స్థితిని చూస్తూవుంటే, నాకు జాలివేసింది.

"కొంచెం సాయం చేస్తారా?" అన్నాడు.

నేను కూడా లేచి నించుని, ఆయనికి బనియను తొడగడానికి ప్రయత్నించాను. కాని సూది కన్నంలోంచి ఏంతాడు దూర్చడం సాధ్యంకాదు. "బసవయ్యగారూ! మీది వూబశరీరం! ఇంత చిన్న బనియను మీకు సరిపోదు" అని చెప్తే ఆయన ఏమనుకుంటాడో, లేక, చిన్నబోతాడో, అని వూరుకున్నాను. మా యిద్దరి చేతులు కలిసి ఆ బనియనును ఛాతీ దాటించలేకపోయాయి.

"ఒరే సీతిగా! ఒరే గురవడూ! ఇద్దరూ వేగిరం ఇలా రండి" అని బసవయ్యగారు నౌకర్లని కేక వేశారు.

ఇద్దరు ముష్కరులూ వచ్చారు.

"ఏటి బాబూ?"

"ఒరే సీతిగా! నువ్వు నా వెనకవేపు వెళ్ళి బనియను కొస పట్టుకుని గట్టిగా కిందికి లాగరా. ఒరే గురవడూ! నువ్వు ఇటువేపు వచ్చి లాగు! బనియను దూరకుండా వుంది" అన్నారు బసవయ్యగారు.

"సిత్తం బాబు."

ఇద్దరు నౌకర్లు వచ్చి, బనియను కింది అంచు పట్టుకొని, సత్తువబలానా లాగారు. అయినా లాభం కనిపించలేదు.

"అంచు పట్టుకుని వేళ్ళాడండర్రా! చేతగాని పీనుగులు!"

ఇద్దరూ, బనియను కొసపట్టి గట్టిగా-చెట్టు కొమ్మని వేళ్ళాడినట్లు-వేళ్ళాడేరు. అంత బరువుకీ ఆగలేక, బనియను కిందికి దిగింది. కాని, చిరగలేదు. అమ్మ! బసవయ్యగారు బనియను తొడగడం అయింది. "ఇస్సు" అని నిట్టూర్చి, తన కుర్చీలో దబ్బుమని కూలబడి, నుదుటి చెమటను తుడుచుకుంటూ, "వెంకప్పా! మన నీలవరి బుంగకి వెళ్ళిగా మజ్జిగ పట్రా!" అని బసవయ్యగారు కేక వేశారు. వెంకప్ప చిన్న బిందె పరిమాణంలో వున్న నీలవరి గిన్నెతో మజ్జిగ తేగా, గడగడ తాగివేసి, 'అమ్మయ్య' అన్నారు.

నాకు ఒక ఘోరమైన ధర్మ సందేహం కలిగింది-ఈ బనియను విప్పవలసివస్తే ఎట్లాగా అని! మెల్లిగా, ఎలాగో, బసవయ్యగారితో సూచనగా అన్నాను:

"బనియను మళ్ళీ ఎప్పుడైనా...విప్పవలసివస్తే..."

గుర్రం సకిలించినట్లుగా నవ్వి, అన్నారు: "ఇద్దరు బ్రంటోతు వెధవలు వున్నారుగాదుటయ్యా! అయినా, ఎప్పుడూ బనియను విప్పుతానా ఏమిటి! ఏ అర్నెల్లకో ఓమారు విప్పుతుంటారుగాని!"

"అంటే...మీ వుద్దేశం......"

"ఔనయ్యా! బనియన్లు ప్రతి రోజూ విప్పుతారా, వెర్రిగాని! ఫేషనంటేనే తెలియనట్లు మాట్లాడతారేమిటి?"

ఈ విషయమై ఎక్కువ మాట్లాడితే, గౌరవం దక్కేటట్లు లేదని, "ఔనౌను!" అనేసి వూరుకున్నాను. బసవయ్యగారు సంతృప్తిగా తన బనియను వైపు ఓమారు చూసుకున్నారు.

నేను లేచి, ఇంటికి వచ్చేశాను.

కొద్ది రోజుల తర్వాత ఏదో పని మీద పట్నం వెళ్ళేను. అక్కడ ఓ మాగమి ఏడాది పాటు మా వాళ్ళింట్లో వుండి తిరిగి మా పల్లెటూరు వచ్చాను.

బసవయ్యగారిని చూసి ఏడాది అయింది. వచ్చిన నాడు మధ్యాహ్నమే బసవయ్యగారింటికి వెళ్ళేను. ఆయన మునపటివలెనే, తన కుర్చీలో కూచుని వున్నాడు, నే వెళ్ళేసరికి! ఆయనలో ఏమార్పూ లేదు. అతని వొంటిని వున్న బనియను చూసి నేను గతుక్కుమన్నాను.

మాటల సందర్భంలో, బనియను వూసెత్తాను.

"ఆ...బనియను..."

"ఆ! జ్ఞాపకముంది? ఆనాడు మీ ఎదుట తొడిగిన బనియనే!" అన్నారు!

"అం...టే..." నసిగాను.

"ఆ! ఆ! అదా? అబ్బే! ఇంతవరకూ ఒక్కమారు- విప్పనే లేదు. ఆ సంక్రాంతికి ఈ సంక్రాంతి ఏడాది అయింది."

"ఈ ఏడాదీ విప్పలేదా??" అన్నాను.

"ఛా! లేదు!" అన్నారు గర్వంగా, "బనియనుల సంగతి నీకేం తెలుసయ్యా!" అన్నట్టుగా.

ఏది తలిస్తే అది చెయ్యగలిగినవాడు గొప్పవాడు. ఏది చేయగలడో అదే చెయ్యదలచేవాడు బుద్ధిమంతుడు.